నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 27, ఫిబ్రవరి 2024 — పేజీలు: 04


## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై
# విచారణ చేయించండి



5వ పేజీలో..

## ఉధ్యమ నేత జెట్టి ధర్మరాజు గురించి


- జెట్టి ధర్మరాజుకు పార్లమెంట్ టికెట్ ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ స్ఫూర్తిని నిలుపుకోవాలి..
- నాయకులు మరిచిన ప్రజల హృదయాల్లో సుపరిచితుడుగా నిలిచిన ఈ ప్రాంత ఉద్యమ నేత జెట్టి ధర్మరాజు..
- మానవతా వాదానికి మారుపేరే జెట్టి ధర్మరాజు..

## కేటీఆర్ మాట్లాడకపోవడం
# ఉధ్యమకారులను అవమానించినట్టే..



నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ :ఫిబ్రవరి 26)

నాగర్ కర్నూల్ పార్ల పార్లమెంటే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పేరు ప్రఖ్యాతలు, మానవతావాది ప్రజా సేవకుడు, తెలంగాణ ఉద్యమంలో తమదైన శైలిలో తెలంగాణ సాధన కొరకై పని చేసిన ఈ ప్రాంత నాయకుడు ప్రజల హృదయాలలో సుస్థిరపరచుడైన వ్యక్తి ఉద్యమాలకే గర్భగుడిలాంటి వ్యక్తి ధర్మరాజు గురించి నిన్న జరిగిన పార్లమెంట్ సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడకపోవడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ మిగతా 2లో..






## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను
# మోసం చేసింద్రు..

- అధికారం పోయిందని బాధలో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతూన్నారు
- ఎన్నికల ముందే చెప్పాను అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి బూటకపు మాటలతో మళ్లీ ప్రయత్నిస్తుంద్రు..
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ..

2

## చిన్నన్నపై బిఆర్ఎస్ ప్రేమ చూపడంలో
# మతలబేంటి.?

- అవినీతిని ప్రశ్నించినప్పుడు బూతు పురాణంతో దూషించిన అధినేత..
- సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన నెటిజెన్లు.
- దిగువ స్థాయి నేత ఎమ్మెల్యే కావడంతో జీర్ణించుకోని వైనం.
- చిన్నారెడ్డిపై ప్రేమ ఒలకబోస్తూ బిఆర్ఎస్ హర్షాతిరేకాలు.

వివరాలు 02లో..




**చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి**

నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి మాజీమంత్రి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. అనుభవం ఉన్న నాయకుడికి పదవి ఇవ్వడం సంతోషకరమని, పార్టీలు వేరైనా, ఒకే ప్రాంతానికి చెందిన మేము మంచి స్నేహితులమని తెలిపారు. వనపర్తి పట్టణ

### ఉద్యమ నేత జెట్టి ధర్మరాజు గురించి కేటీఆర్ మాట్లాడకపోవడం

# ఉద్యమకారులను అవమానించినట్లే..





(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్నామని నిన్న మొన్న తెలంగాణ గురించి తెలంగాణ ఉద్యమాల గురించి తెలియనివాడు తెలంగాణ సాధకుడైన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలికినట్లుగా ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో మహేందర్ నాథ్ స్ఫూర్తితో పలు ప్రజా సేవలు చేస్తూ సంఘాలను బలోపేతం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో తనదంటూ ఒక ప్రత్యేకతను చూపిస్తూ ఒక పక్క ఉద్యమాలు చేస్తూ,మరో ఒకపక్క ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగం ద్వారా సంపాదించిన సొంత డబ్బులను తమ ఫ్యామిలీ కూడా ఖర్చు పెట్టుకోకుండా తెలంగాణ రాష్ట్రం కొరకే ఖర్చు పెట్టి ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి ఈ ప్రాంతంలో పోలీసుల లాటి దెబ్బలు తిని అక్రమ కేసులకు బలి అయి నా అనుకున్న వాళ్ళను కూడా దూరం చేసుకుని తెలంగాణ వస్తే మా ఉద్యమకారులకు ప్రాధాన్యత దక్కుతుంది అన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమం చేసినటువంటి జెట్టి ధర్మరాజును ఆదివారం జరిగిన పార్లమెంట్ సమీక్ష సమావేశం సభ వేదికపై కి టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలవకపోవడం అతని గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఇదేనా మీ ఉద్యమ స్ఫూర్తి,ఉద్యమ పార్టీ అని ఎద్దేవ చేశారు. 2023లో అసెంబ్లీ ఎలక్షన్లో ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ వచ్చిన నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమకారులను స్మరించకపోవడం,గుర్తించకపోవడం వారి గురించి మాట్లాడకపోవడం వలన నేడు ప్రతిపక్షంగా మిగిలిపోయారని మళ్ళీ అదే తప్పు నేడు కేటీఆర్ కూడా చేస్తున్నారని ఇలాగే చేస్తే 2023 అసెంబ్లీ ఫలితాలే రేపు జరగబోయే పార్లమెంటు ఎలక్షన్ ఫలితాలు కూడా వస్తాయని ప్రజలు ఆగ్రహంతో వ్యక్త చేశారు. నిజంగా మీకు ఉద్యమకారులపై చిత్తశుద్ధి ఉంటే,ఉద్యమకారులపై నిజమైన ప్రేమ అభిమానం కలిగి ఉంటే ఈ ప్రాంతం ఉద్యమ బిడ్డ తెలంగాణ రాష్ట్రంలో చురుకైన ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించినటువంటి మానవతావాది జెట్టి ధర్మరాజుకు పార్లమెంటు టికెట్ ఇచ్చి మీయొక్క బిఆర్ఎస్ పార్టీ యొక్క ఉద్యమ పార్టీ అని మీరు చాటుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ య,లేక కలెక్షన్ల పార్టీ తేల్చుకోవాల్సిన సమయం వచ్చినదని నిజంగా మీకు ఉద్యమాలపై ప్రేమ ఉంటే ప్రజల పైన ప్రేమ ఉంటే మీరు ఉద్యమ నాయకునికి టికెట్ ఇవ్వాలని లేదా డబ్బులు ఉన్నవారికి టికెట్ ఇచ్చినట్లయితే టిఆర్ఎస్ పార్టీ ఇది కేవలం కలెక్షన్ పార్టీగానే మిగిలిపోయి మిగిలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ ఏ క్షణాన ఏం అవసరం వచ్చినా తనదిగా భావించి క్షణాల్లో ఆ సమస్యను తీర్చి ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచినటువంటి ఉద్యమ నాయకుడు ఉద్యమంలో 2001 సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జన జాగృతి, మిలీనియం మార్చ్,సకల జనుల సమ్మె,వొంటవార్పులు, రాస్తారోకులు వంటి అనేక ఉద్యమ కార్యచరణలో పాల్గొని పోలీసులతో లాటి దెబ్బలు తిని,అక్రమ అరెస్టులకు బలైన చరిత్ర నేడు ఈ ప్రాంతం ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని అయ్యా కేసీఆర్, కేటీఆర్, కవిత ,హరీష్ రావు మీకు తెలియదా నాడా ఉద్యమంలో ఎంత పనిచేశాడో జెట్టి ధర్మరాజు అది మరిచి నేడు కనీసం వేదికపై కూడా పిలవక పోక అతని గురించి మాట్లాడం పోకపోవడం ఈ ప్రాంత ప్రజలను అవమానించినట్టుగా భావిస్తున్నామని వారు అన్నారు. జెట్టి ధర్మరాజుకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది ఆయన ఈ ప్రాంతంలో మాజీ మంత్రులు మహేందర్ నాథ్,మల్లు హనుమంతురాలు,పోతుగంటి రాములు, మంద జగనాథ, మల్లు రవి ఈ ప్రాంతం నుండి ఆయన ఆయన శ్రమతో గెలిచినటువంటి వ్యక్తులే నేడు ఇక్కడ గెలవాలన్నా కచ్చితంగా ధర్మరాజు సేవలు నూటికి నూరు నూరు పాలు అవసరం,జెట్టి ధర్మరాజును కాదని మీరు గెలవలేరు ఆల్రెడీ మీకు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు గుర్తించారు. ఇప్పటికే తనను గుర్తు చేసుకుని రాష్ట్రంలో ఆయనకు బిఆర్ఎస్ పార్టీలో కీలక పదవిని ఇవ్వాల్సిన








బాధ్యత మీలో ఉన్నది కానీ అతనిని మరిచారు,కాబట్టే ప్రజలను మార్చారు తెలంగాణ రాష్ట్రంలో అలాంటి ముద్ర మీలో పడకుండా ఉండాలి మీరు ఉద్యమ పార్టీ ఉద్యమకా రులకు మంచి చెయ్యాలన్న ఉద్దేశం మీలో ఉంటే చేస్తారన్న ప్రజల్లో ఉంది ఆ నమ్మకము కలగాలంటే ఇప్పటికైనా నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ జెట్టి ధర్మరాజుకు ఇచ్చి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రజలు కోరారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిండ్రు..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 26:**

బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మరోసారి ప్రజలను నమ్మించేందుకు కేటీఆర్ వస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశికృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ప్రజా ప్రగతి భవన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఆదివారం అచ్చంపేట లో బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ సమావేశంలో కేటీఆర్ చేసినటువంటి వ్యాఖ్యలు అర్ధరహితంగా ఉన్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అవుతారని తెలంగాణ ప్రజానీకానికి ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడిగా పూర్తి బాధ్యతలు చేపట్టి పార్టీ బిజిస్కందాలను మీద వేసుకొని పార్టీని ముందుకు నడిపించిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నాడు. కేటీఆర్ ఓడిపోయిన బాధలు మతిభ్రమించి అధికారం పోయిందని మాట్లాడుతున్నారని ఆయన మాటలను ప్రజలు ఎవరు పట్టించుకోరని గుర్తు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనీ గెలిపిస్తే మేమేదో ఒరగబెడతామని మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ముందుకొస్తున్నారని విమర్శించాడు. ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితులు ఎవరూ లేరన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కారును షెడ్ కు పంపించారాన్నరు. పాతాళానికి చేరుకున్న పార్టీని పైకి లేపడం ఎవరి వల్ల కాదని వ్యంగంగా విమర్శించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మీ యొక్క అవినీతి అక్రమాలకు చమర గీతం పాడిన ఇంకా అనవసరమైన మాటలు చెప్పి ప్రజలను భ్రమలోకి నేడుతుండడం తగదన్నారు%అ% స్కీములు అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే రెండు స్కీములు అమల్లో కొనసాగుతున్నాయని, మరో రెండు స్కీములు ప్రజల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటులను ప్రతి ఒక్కటి నెరవేర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. తూచా తప్పకుండా మా సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ 6 గ్యారంటీలను ప్రజల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో మా ఎమ్మెల్యేలందరూ కూడా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇసుక వ్యాపారం చేసి ఈ ప్రాంతంలో అవినీతి అక్రమాలకు పాల్పడినటువంటి వ్యక్తి ఆయన అని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ఇసుక పర్మిషన్లు స్థానిక ఎమ్మార్వో దగ్గర తీసుకొని పారదర్శకంగా రవాణా కొనసాగిస్తున్నారని తెలిపారు. అవినీతికి అక్రమాలకు తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ మళ్లీ మేము ఏదో చేస్తాం, ఇంకేదో ఉరగబెడతాం అన్న విధంగా ఎన్నికల డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకొని అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ కతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోపతయ్య, గోపాల్ రెడ్డి, రాజేందర్, రఘురాం, బాబా, కపిలవాయి శేఖర్, కొయ్యల శ్రీనివాసులు, తిరుపతయ్య గౌడ భరత్ కుమార్, రాజగోపాల్, మహబూబ్ అలీ, గౌస్, విష్ణు, చందర్ లతోపాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### చిన్నన్నపై బిఆర్ఎస్ ప్రేమ చూపడంలో

# మతలబేంటి.?

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

వనపర్తి కాంగ్రెస్ లో చిచ్చు పెట్టేందుకు దిగువ స్థాయి నాయకుడు అనూహ్యంగా ఎమ్మెల్యే కావడంతో తమకు ఎదురేలేదనుకున్న నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి విజయాన్ని నేటికీ బిఆర్ఎస్ పెద్దలు అందులోని కొందరు దిగువ శ్రేణి నాయకులు జీర్ణించుకోలేకపోతు న్నారు. ఈ క్రమంలోనే బిఆర్ఎస్ అధిష్టానం పెద్దలు, తమ కార్యకర్తలు నాయకుల ఎదుట ఇతరుల ముందు అధికారుల ముందు కొన్ని సందర్భాల్లో స్థాయిని వ్యత్యాసాన్ని మరచిపోయి దిగజారుడు దూషణలకు దిగుతున్నట్లు రాజకీ య వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఒకనాడు బిఆర్ఎస్ పెద్దల అవినీతిని ప్రశ్నించిన మాజీ మంత్రి చిన్నారెడ్డిని పత్రికల్లో రాయలేని భాషను ఉపయోగించి బిఆర్ఎస్ పెద్ద నాయకుడు అవహేళనగా బూతులు ఎత్తుకోవడం సభ్య సమాజం అసహ్యపడింది. అలాంటి నాయకుడు చిన్నారెడ్డికి టికెట్ మార్చగానే తన పంథాను మార్చుకొని అనుభవం ఉన్న నాయకుడు, గొప్ప నాయకుడు, గాందేయ వాదని కీర్తించడం ఆ పార్టీ నాయకులనే విస్మయానికి గురి చేసింది. బిఆర్ఎస్ పెద్దల తీరు అందుకే జుట్టూ అందకపోతే కాళ్లు అన్నట్లుగా వ్యవహారం ఉందని అప్పట్లోనే ప్రజలు చర్చించుకున్నారు. అంత గొప్ప నాయకుడిగా చెప్పే చిన్నారెడ్డిని బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీలోని కౌన్సిలర్ నుంచి మొదలుకొని అధిష్టానం వరకు అడ్డగోలుగా మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత దూషణలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేందుకు బిఆర్ఎస్ వ్యవహరించిన అత్యుత్సాహమే కారణం. గత మూడు రోజుల కిందట చిన్నారెడ్డికి కేబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టడంతో తమకే, తమ అనుచరులకే పదవి వచ్చినట్లుగా కాంగ్రెస్ నాయకుల కంటే ముందు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మొదలుకొని దిగువ స్థాయి బిఆర్ఎస్ నాయకులు సైతం సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టడం, వాట్సాప్ లో స్టేటస్ లు పెట్టుకోవడం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ సంతోషం వెలిబుచ్చడంతో గతంలో చిన్నన్నను దూషించిన దూషణలు, చిన్నారెడ్డిపట్ల బిఆర్ఎస్ అవమానకరంగా వ్యవహరించిన తీరును నెటిజన్లు సైతం ఎండగడుతున్నారు. రాజకీయాలను అసహ్యించుకునేలా అధికార పార్టీలో అగ్గి రాజేసేలా బిఆర్ఎస్ వ్యవహరించడం సమాజంలోని ఆలోచన పరులకు ఆవేదన కలిగిస్తోంది. చిన్నన్నపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారా.. లేక రాజకీయ లబ్ధి కోసం ప్రేమాయణం కొనసాగిస్తున్నారా... లేక తమ ముందు ఎదిగిన నాయకుడి ఎదుగుదలను సహించలేకపోతున్నారనేది కాలక్రమేణ తేలనుంది.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర

**మహిళల కోలాటాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన జంపన్న ప్రతాప్...**

**మహిళలతో కలిసి కోలాటం ఆడిన బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి...**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీలో శ్రీ వేంకటేశ్వరస్వామి 22వ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని, సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా రథయాత్ర ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, ప్రెసిడెంట్ నారాయణ తెలిపారు. శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా రథయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయ చైర్మెన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, జంపన్న ప్రతాప్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకునికి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న వేద పండితులు వారిని ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుండి బాపూజీనగర్, వనిత కాలనీ, పవన్ విహార కాలనీ, ఎయిర్ లైన్స్ కాలనీ, న్యూ సిటీ కాలనీల మీదుగా జరుగనున్న రథయాత్రలో చిన్న పెద తేడాలేకుండ భక్తులు ఆధిక



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. రథయాత్రలో మహిళల కోలాటం భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. మహిళలతో కలిసి బోర్డు మాజీ సభ్యురాలు జంపన్న విద్యావతి కోలాటం ఆడారు. ఈ కార్యక్రమమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి, అర్చకులు దీపక్ స్వామి, శ్రీధర్, ఆలయ ప్రసిడెంట్ నారాయణ, సెక్రెటరీ లక్ష్మణ్, సభ్యులు జగన్నాథం, రాంమోహన్, సాంబశివరావు, నర్సింగ రావు, పెంట రెడ్డి, యాదయ్య, ఆత్మనంద్ రెడ్డి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.





# బాలవికాస డైరెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసిన: పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 26:**ఎపాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ బాలవికాస డైరెక్టర్ షౌ రెడ్డికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గపరిధిలోని అన్నిగ్రామాల్లో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు కృషి చేస్తూ సహాయ సహకారాలు అందజేస్తామని బాలవికాస డైరెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# M V S రియల్ ఎస్టేట్ నూతన ఆఫీస్ ప్రారంభం

ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి బామిని రఘుపతి : ఈ యొక్క





ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ అన్ని పట్టణాల్లో జిల్లాలలో ముఖ్యంగా మన తెలంగాణ లోపల భూములు గాని ఫ్లాట్లు గాని ఇండ్లు గాని అన్ని విధాలుగా ముందుకు వెళుతుంది కాబట్టి మన వినయ్ స్వామి గారు ఎం వి ఎస్ రియల్ ఎస్టేట్ ఆయన స్థాపించినటువంటి అతని బిజినెస్ అతను అతనికి సహకరిస్తున్నటువంటి స్నేహితులు మున్ముందుకు మంచిగా సాగాలని కోరుకుంటున్నాను వాడు కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి వీరేశం కౌన్సిలర్ గుండు రవి రవి స్వామి బాబు స్వామి సత్యనారాయణ సుదర్శన్ రెడ్డి (సాయి సేవ గ్రూప్ సభ్యులు ) ఆల్మటైలర్ ఆంజనేయులు జ్ఞానోబా కాలనీ పట్టణ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు

# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి : తొర్రూర్ సిఐ టి.సంజీవ్



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 26:** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తొర్రూరు సిఐ టి.సంజీవ అన్నారు. సోమవారం చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ రేడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ సంయుక్తగా డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి వెంకన్న తో కలిసి సిఐ సంజీవ మాట్లాడుతూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి వెంకన్న రక్తదానాన్ని కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదగ్గ విషయమని అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో సుమారు 140 రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాపాయంలో ఉన్నవాళ్ళకు ప్రాణదాతలు అవుతారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికి మాధవసేవే మాధవసేవ మానవత్వం కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తోరూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూరు ఎస్సై జగదీష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,యాదగిరి రెడ్డి,కిరణ్ కుమార్, ఉపేందర్, పాండు,8వ వార్డు కౌన్సిలర్ నర్కుటి గజానంద్, మేమున్నాం సంఘం కార్యకర్తలు ఉపాధ్యక్షుడు పేర్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటేష్, కార్యదర్శి పేర్ల ముత్తయ్య, కోశాధికారి పత్తి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాపడిపూజ కార్యక్రమం

## పాల్గొన్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 26: వంగూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శివస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన మహపడిపూజ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ హాజరయ్యారు. తధానంతరం శివ స్వాములతో కలిసి ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ, శివ స్వాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## గణేష్ మండపానికి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేడు ఫోకస్ న్యూస్ ,కాప్రా:** కాప్రా డివిజన్ పరిధిలో శ్రీయుగ ఎన్ క్లేవ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేష్ మండపం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పసుపు కుంకుమతో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీయుగ ఎన్క్లేవ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నామ బుజ్జిబాబు ,రఘునాధ రెడ్డి ,ప్రసాద్ ,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట ప్రైవేట్ పాఠశాలల కబడ్డీ ఆటల పోటీలు







**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి భామిని రఘుపతి :** ధ్యాన్చంద్ స్పోర్ట్స్ అసోసియేషన్ , సదాశివపేట ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో సెయింట్ మేరీ పా ఠశాలలో జరిగిన సబ్ జూనియ ర్ కబడ్డి ఆటల విభాగంలో శ్రీచైతన్య పాఠశాల బాలురు రెండవస్థానంలో విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి , సెక్రటరి మహేశ్ మరియు I సభ్యులు . మరియు సదాశివపేట ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు శంకర్ గౌడ్ మరియు I సెక్రటరి రవికుమార్ గారు పాల్గొన్నారు గెలు పొందిన విద్యార్థులను పాఠశాల రాష్ట్ర చైర్మె న్ మల్లెలపాటి శ్రీధర్ గారు , డైరక్టర్ శ్రీ విద్య గారు , ఎజియం పల్లె వెంకట్ గారు . కో – ఆర్డినేటర్ స్వామిగారు మరియు పాఠశాల ప్రి న్సిపల్ సదానందం గా రు అభినందించారు

## జన విజ్ఞాన వేదిక సైన్స్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన క్విజ్ పోటీ బహుమతుల బహుకరణ



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 26 :** మిర్యాలగూడ పట్టణం వాసవి నగర్ కాలనీలో గల యస్.వి మోడల్ హైస్కూల్ విద్యార్థులు జన విజ్ఞాన వేదిక సైన్స్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన క్విజ్ పోటీలో గెలుపొంది, మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మా రెడ్డి, డీ.సీ.సీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, యం.ఇ.ఓ శ్రీ బాలాజీ నాయక్, కందుకూరి సుదర్శన్, వీరి చేతుల మీదుగా మొమెంటోలు మరియు సర్టిఫికెట్లు అందుకున్నారు. పాఠశాల కరెస్పాండంట్ ఓరుగంటి శ్యామ్ సుందర్, డైరెక్టర్ విశాలక్ష్మి, విద్యార్థులను అభినందించారు.

# అందుబాటులోకి తెస్తున్న ములుగు ఫారెస్ట్ కాలేజీ

### సేంద్రియ ఉత్పత్తులను ఆదరించండి : అటవీశాఖ మంత్రి కొండా సురేఖ




**వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 26:** ఆరోగ్య పరిరక్షణ పోషకాల కోసం ప్రజలు సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ (ఎఫ్ సి ఆర్ ఐ) ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం నుంచి తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనెను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారని గుర్తు చేశారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నదని తెలిపారు. సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రియ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను 'వైల్డ్ ఫ్లేవర్స్' బ్రాండ్ పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నదని వెల్లడించారు. ములుగు ఫారెస్ట్ కాలేజ్‌లో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వర్చువల్ శంకుస్థాపన కార్త్యమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 26 :** మిర్యాలగూడ రైల్వే స్టేషన్ నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా స్టేషన్ పునరుద్ధరణ పనులను ప్రధాని వర్చువల్ శంకుస్థాపన కార్ర్యమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంచుకున్నందుకు సంతోషంగా ఉంది. కానీ మన రైల్వే స్టేషన్ గత 20 సంవత్సరాల నుంచి ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉంది.. ప్రతిరోజూ దాదాపు 3 వేల మంది ప్రయాణికులు మిర్యాలగూడ నుంచి రైలు ప్రయాణం చేస్తూ ఉంటారు.. రాత్రి వేళలో వచ్చే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉంది. వారికి ఇబ్బంది లేకుండా డబుల్ రోడ్డు వేసి లైటింగ్ ఏర్పాటు చేస్తే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. అలాగే సీనియర్ సిటిజన్స్ కి 30% డిస్కౌంట్ ఇస్తామని అన్నారు. అది కూడా ఇంకా అమలు కాలేదు. ఈ అమృత్ భారత్ పథకం ద్వారా ఐనా మిర్యాలగూడ ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారని రైల్వే అధికారులను కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ







**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 26 :** మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవమునకు విచ్చేసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్. ఈ కార్యక్రమంలో వారితోపాటు బి.యల్.ఆర్ బ్రదర్స్పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 26 :** వేములపల్లి మండల కేంద్రంలో గల బుగ్గబాయిగూడెం గ్రామ శివారులో యాదవుల ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్నటువంటి శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవం సోమవారం నాడు అంగరంగ వైభోగంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ. బత్తుల లక్ష్మారెడ్డి మరియు డి.సి.సి అధ్యక్షులు శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల ఎం.పీ.పీ పుట్ట సునీత కృపయ్య, పొదిల్లా శ్రీనివాస్, బుసిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## జన సంద్రమైన గంగమ్మ తల్లి జాతర



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 26 :** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో వేములపల్లి గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బి.ఆర్.యస్ పార్టీ వేములపల్లి మరియు మాడగులపల్లి మండలాల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్లా బాబయ్య, చిర్ర మల్లయ్య యాదవ్, గురువయ్య, నాగవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి






◆ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)–ఫిబ్రవరి 26:

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో మూఢత్వాన్ని నిర్మూలించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బి.ఎల్.ఆర్ అన్నారు. సోమవారం స్థానిక మిర్యాలగూడలోని శాస్త్ర పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన కిజ్ పోటీల బహుమతుల ప్రధాన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలనకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వ్యాస రచన పోటీలలో శాస్త్ర హై స్కూల్ ప్రథమ బహుమతి, ఎస్.ఆర్.డి.జి పాఠశాల ద్వితీయ బహుమతి, ఆదిత్య తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి శాస్త్ర హై స్కూల్, ద్వితీయ బహుమతి ఆర్యన్ హైస్కూల్, తృతీయ బహుమతి యస్.వి మోడల్ హై స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో శాస్త్ర పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, సింధు, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమడబోయిన అర్జున్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, సామాజిక వేత్త డాక్టర్ రాజు, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జె. శ్రీనివాసచారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శిథిలావస్థలో అంగన్‌వాడి భవనం

– భాగం నాగేశ్వరరావు సోదరులు వారి తండ్రి భాగం నాయుడు
– చెల్లి బాలినేని విమల జ్ఞాపకార్థం నిర్మించిన రైతు వేదికలోకి అంగన్వాడి చిన్నారులు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 26:

బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామంలోని అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రతిరోజు అంగన్వాడి కి హాజరవుతున్న చిన్నారులకు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు నాడు నిర్మించిన రైతు వేదికలోకి అంగన్వాడి కేంద్రాన్ని తరలించారు. బాగం నాగేశ్వరరావు చిన్నారులకు హార్లిక్స్, పండ్లు అందజేశారు.గది పైపెచ్చులు ఊడి పడుతుండటంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారనీ అంగన్వాడి టీచర్ లక్ష్మీ తెలిపారు. అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో ఉందని,గతంలో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. దీంతో చేసేదేమీ లేక కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ను ఆశ్రయించగా నాడువారు నిర్మించిన రైతు వేదికలో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుకోవాలని సలహా ఇచ్చినట్లు చెప్పారు. అంగన్వాడీ భవన మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి భట్టి విక్రమార్కుని కోరారు.2019లో సుమారు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో సొంత స్థలంలో ఆయన ఈ వేదికను నిర్మించారు. ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రైతు వేదికను నాడు ప్రారంభించారు. నాటినుండి గ్రామ ప్రజలు పలు విధాలుగా ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలపాడు గోవిందాపురం ఎంపీటీసీ శ్రీమతిపారా శ్రీదేవి అల్లపాడు గోవిందాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పొరపాట్లకు తావులేకుండా కలసి కట్టుగా ప్రెస్‌క్లబ్‌ను నడిపించండి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)

పొరపాట్లకు తావు లేకుండా కలసి కట్టుగా ప్రెస్ క్లబ్ ను నడిపించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిహాన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు అంబటి స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిని ఆయనహానివాస గృహం దగ్గర కలవడం జరిగింది. ఈసందర్భంగాహాహానూతన ప్రెస్‌హాక్లబ్‌హాఅధ్యక్షునిహాఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం జర్నలిస్టు లన ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పులను జరుగకుండా చూసుకోవాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మనం చేసే పనులు న్యాయబద్ధంగా ఉండాలన్నారు. అయితే, ఈసందర్భంగాహావనపర్తి జిల్లాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వనపర్తిలో ఇటీవల ఇండ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు ఒంటి అనేక విషయాలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు స్వామి ఎమ్మెల్యే తోహాచర్చించడం జరిగింది. అర్హులైన జర్నలిస్టు లందరికి న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.హాహాఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ వనపర్తి జీటీవీ గౌతమ్ న్యూస్ ఛానల్ ప్రతినిధి కే రవిశంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు జర్నలిస్టులు లింగన్ గౌడ్, బి టివి బుద్ధారం రవికుమార్, టీ మీడియా రవి, రామకృష్ణ, హుస్సేన్ మాదిగ, భక్తరాజు, రామకృష్ణారెడ్డి నరసింహారాజ్, రామకృష్ణ రవి ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ శేఖర్, సాయిరాం పూరి సురేష్, స్వామి , విష్ణు రాము అశోక్ రెడ్డి ఖలీల్,హాప్రవీణ్, చక్రి, ముంత రవి, పవన్ కుమార్, ఎర్ర మౌని బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై విచారణ చేయించండి

◆ రాష్ట్ర హైకోర్టుకు, చీఫ్ సెక్రటరీకి, ఎమ్మెల్యేకు ఫిర్యాదు

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–జి.శ్రీనివాస్ జగత్ పల్లి:

వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు మాతా శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్ కళాశాలలో నియమితులైన అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలపై సమగ్ర విచారణ చేయించాలని కాంగ్రెస్ నాయకులు ఎం. దేవన్న నాయుడు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవన్న నాయుడు మాట్లాడుతూ మాభూమి దినపత్రికలో వచ్చిన కథనం ఆధారంగా కలెక్టర్ తో పాటుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, చీఫ్ సెక్రటరీ, స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డికి రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. 148 మంది కార్మికులు ఆసుపత్రుల్లో ఎప్పటి నుంచి ఉన్నారో సమగ్రంగా తెలుపాలని ఇందుకు నిజాయితీ కలిగిన అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. సిబ్బంది తక్కువగా ఉండి ఎక్కువగా చూపుతున్నారని కార్మికుల వేతనాల్లో కోతలు విధించి మింగేసిన సొమ్మును రికవరీ చేయించాలన్నారు. అంతేకాకుండా పిఎఫ్, ఈఎస్ఐ లు సక్రమంగా లేని వాటిపై కూడా విచారణ చేయించాలని కోరారు. వనపర్తి లోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై విచారణ చేయిస్తే అవకతవకలు బయటపడే అవకాశం ఉందని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రం లో వెల్లడించారు.



## కాలపకర్షణ పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్ :

చిలుక నగర్ డివిజన్ పరిధిలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన గర్భలయము రాతిచే పున్న నిర్మాణ కలాపకర్షణ పూజా కార్యక్రమం దేవాలయ అర్చకులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు ఆలయ చైర్మన్ కట్ట నాగయ్య ఈ ఓ భాగ్యలక్ష్మి ధర్మకర్తలు వేణుగోపాల్ రెడ్డి వెంకటేశ్వరరావు సంతోష్ శ్రీనివాస్ రాజేశ్వరి బాలకృష్ణ ఆలయ ఇంచార్జ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అమృత్ భారత్ రైల్వే బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్,చర్లపల్లి:

అమృత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ ల పునరాభివృద్ధికి మరియు 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిల శంకుస్థాపన కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టారు అందులో భాగంగా ఈరోజు పెద్ద చర్లపల్లి నుంచి చెంగిచెర్ల వైపు వెళ్లే రహదారిపై రైల్వే బ్రిడ్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరరావు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.